- సుశీల్‌కుమార్ మోదీ కన్నుమూత
- ప్రపంచంలోనే తొలి 6జీ డివైస్ ఆవిష్కరణ
- కర్ణాటక ప్రభుత్వం పడిపోతుంది: ఏక్‌నాథ్
- ముంబైలో హోర్డింగ్ కూలి 9 మంది మృతి
- త్వరలో ప్రసారభారతి ఓటీటీ ప్లాట్‌ఫాం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' లో..



మంగళవారం TUESDAY 14.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 320 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

మంగళవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి తెల్లవారుజామున 4-19 వరకు. నక్షత్రం: పుష్యమి పగలు 1-05 వరకు. వర్జ్యం: రాత్రి 3-08 నుంచి తెల్లవారుజామున 4-54 వరకు. రాహుకాలం: పగలు 3-26 నుంచి సాయంత్రం 5-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: ఉదయం 6-14 నుంచి ఉదయం 7-56 వరకు, వృషభ సంక్రమణం సాయంత్రం 5-53 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




నాగర్‌కర్నూల్ జిల్లాలో తాత్కాలిక పోలింగ్ కేంద్రంలో సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న చెంచు మహిళలు



స్వగ్రామం చింతమడకలో ఓటు వేసిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీమంత్రి హరీశ్‌రావు

# ప్రశాంతంగా పోలింగ్

## రాష్ట్రంలో 64 శాతం దాటిన ఓటింగ్.. 2019 కంటే అధికం

## అనుకూలించిన వాతావరణం.. 1,400 కేంద్రాల్లో రాత్రిదాకా..

- ఖమ్మంలో అత్యధికం.. హైదరాబాద్‌లో అత్యల్పం
- ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల బారులు
- సాయంత్రం 6 గంటల తర్వాత కూడా క్యూలైన్లు
- ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు
- పలుచోట్ల ఓటర్ల నిరసన.. ఈవీఎంల మొరాయింపు
- కాంగ్రెస్, బీజేపీ నేతల ప్రలోభాలు.. కేసులు నమోదు
- రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజే 38 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- ఎక్కడా రీ పోలింగ్ అవసరం లేదు: వికాస్‌రాజ్
- ఓటేసేందుకు వెళ్లి ముగ్గురు.. విధుల్లో ఇద్దరు మృతి



హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు మినహా ఎక్కడా ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకపోవడంతో పోలింగ్ యంత్రాంగం ఊపిరిపీల్చుకున్నది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సోమవారం ఉదయం 7 గంటలకే ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,400 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న వారందరికీ రాత్రి పొద్దుపోయే వరకు ఓటు వేసే అవకాశం కల్పించారు. రాత్రి 11 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 64.02% ఓటింగ్ జరిగినట్టు ఎన్నికల సంఘం ప్రాథమికంగా అంచనా వేసింది. తుది లెక్కలు వచ్చిన తరువాత ఈ శాతం మరికొంత పెరిగే అవకాశం 2వ పేజీలో

**లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఓటింగ్ శాతం**

| | |
|---|---|
| ఖమ్మం | 75.19 |
| భువనగిరి | 74.15 |
| మెదక్ | 73.63 |
| జహీరాబాద్ | 73.58 |
| ఆదిలాబాద్ | 72.96 |
| నల్లగొండ | 72.14 |
| మహబూబ్‌నగర్ | 71.54 |
| నిజామాబాద్ | 71.47 |
| కరీంనగర్ | 70.90 |
| మహబూబాబాద్ | 70.18 |
| నాగర్‌కర్నూల్ | 68.65 |
| పెద్దపల్లి | 65.65 |
| వరంగల్ | 64.08 |
| చేవెళ్ల | 55.01 |
| మల్కాజిగిరి | 50.12 |
| సికింద్రాబాద్ | 47.49 |
| హైదరాబాద్ | 44.91 |

# సైలెంట్ ఓటు మొగ్గింది ఎటు?

- అంచనాలకు అందని ఓటరు నాడి
- నిశ్శబ్దంగా సాగిన లోక్‌సభ పోలింగ్
- చైతన్యం చూపిన గ్రామీణ ఓటర్లు
- పెరిగిన ఓటు శాతం ఎవరికి లాభం?
- లెక్కలేసుకుంటున్న పార్టీలు, అభ్యర్థులు

హైదరాబాద్, మే 13(నమస్తే తెలంగాణ) : వీర తిలకం ఎవరి నుదుటన మెరుస్తుంది? గెలుపు మాల ఎవరి మెడను వరిస్తుంది? రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ప్రారంభమైన ఆసక్తికర చర్చ ఇది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని 8వ పేజీలో

## ప్రాంతీయ పార్టీలదే కేంద్రంలో పెత్తనం

**బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

**స్వగ్రామం చింతమడకలో ఓటు హక్కు వినియోగం** 2

## 20 రోజులు ఎదురుచూపులే..

**జూన్ 1న ఎగ్జిట్ పోల్స్**

**4న కౌంటింగ్.. లోక్‌సభ సంపూర్ణ ఫలితాల వెల్లడి** 2



### • వడ్లు కొంటేనే ఓటు..

*తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనకపోవడాన్ని నిరసిస్తూ యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం కునుముక్కుల గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. 20రోజులుగా వడ్లు కాంటా వేయలేదంటూ తడిసిన బస్తాలతో రైతులు ఆందోళనకు దిగారు. దీంతో 8గంటల వరకు కేవలం 43 ఓట్లే పోలయ్యాయి. తాసిల్దార్, అధికారులు వచ్చి కొంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించి ఓటింగ్‌లో పాల్గొన్నారు.* 2




### • కరెంటిస్తేనే పోలింగ్

*నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అమరగిరి చెంచుగూడెం వాసులు పోలింగ్‌ను బహిష్కరించారు. నాలుగు రోజులుగా అంధకారంలో ఉన్న గ్రామానికి కరెంటు సరఫరా పునరుద్ధరిస్తేనే ఓటేస్తామని వారు భీష్మించుకు కూర్చున్నారు. దీంతో 292వ పోలింగ్ బూత్‌లో ఉదయం 9గంటల వరకు ఒక్క ఓటూ నమోదు కాలేదు. చివరకు అధికారులు కరెంటును పునరుద్ధరించడంతో గ్రామస్థులు పోలింగ్‌కేంద్రానికి వచ్చారు.* 2

### సీబీఎస్‌ఈ ఫలితాల్లో బాలికల హవా

టెన్త్‌లో 93 శాతం, 12లో 88% మంది పాస్

జూలై 15 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు 7



### కేజ్రీవాల్ ఇంట్లో మలివాల్‌పై దాడి!

సీఎం సహాయకుడు దాడి చేశాడని ఆరోపణలు 7

అధికారికంగా ఫిర్యాదు చేయని ఆప్ ఎంపీ

# ఓటెత్తిన ఆంధ్రప్రదేశ్

## 76.50% దాటిన పోలింగ్.. ఎన్నికల ఘర్షణలతో రాష్ట్రం రణరంగం

- అసెంబ్లీ ఎన్నికల్లో పలుచోట్ల ఉద్రిక్తత
- 11 కేంద్రాల్లో ఈవీఎంల ధ్వంసం
- తెనాలిలో లైన్లో రమ్మన్న వ్యక్తిని కొట్టిన అభ్యర్థి.. చెంప చెళ్లుమనిపించిన ఓటరు
- నరసరావుపేటలో పోలీసుల ఫైరింగ్
- తాడిపత్రిలో ఎస్పీ వాహనంపై ఎటాక్
- ఉద్రిక్తతలపై ఎన్నికల సంఘం సీరియస్




హైదరాబాద్, మే 13(నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు రణరంగంగా మారాయి. అనేక చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ, వైసీపీ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో పరస్పర దాడులకు తెగబడ్డారు. పలుచోట్ల వాహనాలను, ఈవీఎంలను కూడా ధ్వంసం చేశారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పలు ప్రాంతాల్లో నాయకులను 8వ పేజీలో

**నాలుగో విడతలో 64% పోలింగ్**

**తెలంగాణ, ఏపీ సహా 10 రాష్ట్రాల్లోని 96 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు** 7

**బెంగాల్‌లో అత్యధికంగా 75.6%, జమ్ముకశ్మీర్‌లో అత్యల్పంగా 37.9%**



# ముగ్గురు నక్సల్స్ ఎన్‌కౌంటర్

- గడ్చిరోలిలో కాల్పుల మోత
- మృతుల్లో ఇద్దరు మహిళలు
- ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టుల లొంగుబాటు

గడ్చిరోలి/కొత్తగూడెం క్రైం, మే 13: మహారాష్ట్ర దండకారణ్యంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఛత్తీస్‌గఢ్‌కు సరిహద్దున ఉండే మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఈ ఘటన జరిగింది. ఎస్పీ నీలోత్పల్ కథనం ప్రకారం... 7వ పేజీలో



# ఎన్డీయేకు మ్యాజిక్ ఫిగర్ రాదు


- బీజేపీ కూటమికి దేశవ్యాప్తంగా 268 సీట్లు దాటవు
- 'గెలిచేది మోదీనే' అనేది ప్రచారంలో ఉన్న అబద్ధం
- 8 రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాతే ఈ అంచనా
- ప్రముఖ సెఫాలజిస్ట్ యోగేంద్ర యాదవ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 13: లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయేకు అధికారం చేపట్టేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ రాదని, ఆ కూటమి 268 సీట్లు దాటవని ప్రముఖ సెఫాలజిస్ట్, సామాజికవేత్త యోగేంద్ర యాదవ్ పేర్కొన్నారు. దేశంలోని మీడియా, రాజకీయ విశ్లేషకులు అంతా కలిసి 'మళ్లీ గెలిచేది మోదీనే' అనే అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారని, ఈ అబద్ధాన్ని బద్ధలు కొట్టి ప్రజలకు నిజం తెలియాలనే ఈ విషయాన్ని చెప్తున్నానని పేర్కొన్నారు. గతంలో తాను భవిష్యత్తును అంచనా 7వ పేజీలో



# బీజేపీకి 200 సీట్లు దాటవు

- దేశంలో బలమైన యాంటీ బీజేపీ సెంటిమెంట్
- ఆ పార్టీతో డెమొక్రసీకి ముప్పు అని ప్రజల్లో భావన
- పట్టు జారిపోతున్నదనే మోదీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- సీనియర్‌న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అంచనా 7



# తడిసిన ధాన్యం కొనే దిక్కులేదు!

- సీఎం చెప్పినా ముందుకు సాగని కాంటా
- కొనుగోలు చేసిన చోట మిల్లర్ల కొర్రీలు
- అకాల వర్షాలతో రైతులు ఆగమాగం
- తడిసిన ధాన్యంతో అన్నదాతల ఆందోళన
- మంత్రులు, అధికారులు పోలింగ్‌లో నిమగ్నం
- రైతులను పట్టించుకునే నాథుడే కరువు

హైదరాబాద్, మే 13(నమస్తే తెలంగాణ): అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినా ఎక్కడా అమలు కావడం లేదు. తడిసిన ధాన్యాన్ని కొనేందుకు అధికారులు ససేమిరా అంటున్నారు. మళ్లీ ఆరబెట్టి తీసుకురావాలని చెప్తున్నారు. ఎక్కడో ఒక చోట రైతుల ఒత్తిడి తట్టుకోలేక కొనుగోలు చేస్తే.. ఆ ధాన్యాన్ని దించుకునేందుకు మిల్లర్లు నిరాకరిస్తున్నారు. ఈ తడిసిన ధాన్యం తామేం చేసుకుంటామని, 11వ పేజీలో



వరంగల్ జిల్లా చెన్నారావుపేటలో తడిసిన ధాన్యంతో రైతు అవస్థలు